ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

ఎమ్మెల్యేతో రవిదాస్ సమాజ్ సేవ సంఘం సభ్యులు

ఇచ్చోడ, మార్చి 22 : శ్రీ సంత్ రవిదాస్ సమాజ్ సేవ సంఘం సభ్యులు కుల సంఘానికి కమిటీ హాల్ నిర్మించాలని కోరుతూ శుక్రవారం నేరడిగొండలో ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించారు. కమిటీ హాల్ నిర్మాణంతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని సమస్యలపై చర్చించేందుకు వీలు కల్గుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శివుడు, గంగాసాగర్ రవి, గైక్వాడ్ మారుతి, గజానంద్, విజయ్ పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి సర్వే పరిశీలన

ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ ప్రదీప్‌కుమార్

ఎదులాపురం, మార్చి 22 : పట్టణంలోని రణదీవ్యనగర్, వడ్డెరకాలనీ, తాంసి మండలం పొన్నారి, హస్నాపూర్, తలమడుగు మండలం ఖోడద్, సుంకిడి గ్రామాల్లో ఆశ కార్యకర్తలు కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కోసం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను శుక్రవారం రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ ప్రదీప్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు అందరిని పరీక్షించాలని ఆదేశించారు. అనుమానితుల వివరాలు నమోదు చేసుకొని సమీపంలోని పీహెచ్‌సీకి పంపించాలన్నారు. సమాజంలో దాగి ఉన్న కుష్టు రోగులను గుర్తించేందుకు ఇంటింటి సర్వేను 14 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య సిబ్బంది చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కుష్టు నివారణ అధికారి డాక్టర్ గజానన్, వైద్యాధికారులు శ్రావ్యవాణి, హరీశ్, డిప్యూటీ పారామెడికల్ అధికారులు వామన్‌రావ్, మధుసూదన్‌రావ్, హెచ్‌ఈవో చిన్నన్న, సిబ్బంది లక్ష్మి, నిర్మల, శకుంతల, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై అవగాహన

జైనథ్ : మాట్లాడుతున్న ఆర్డీవో వినోద్‌కుమార్

జైనథ్, మార్చి 22: మండల కేంద్రంలో ఆర్డీవో వినోద్‌కుమార్ శుక్రవారం బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లకు ఓటరు జాబితాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా, బీఎల్ఎల్ రిజిస్టర్, వచ్చిన దరఖాస్తులు ఫారం 6,7,8లు ఎలా పూర్తి చేయాలో వివరించారు. ఇచ్చిన ఫారం-12డీలు సంబంధిత ఓటర్లకు ఖాళీ ఫారాలు ఇచ్చి మీకు ఇచ్చిన లిస్ట్‌లో సంతకాలు తీసుకొని సూపర్‌వైజర్లకు అప్పగించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్యాంసుందర్, డీటీ రాజేశ్వరి, ఆర్ఐ నితిన్, సీనియర్ అసిస్టెంట్ రాందాస్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

By This deed I, The undersigned **NEHA D/o MOHAMMED RAFEEQ** H.NO.8-1-133/8,Shanthi Nagar ,Nirmal Town & Mandal, Nirmal Dist. TS. 504106. have Changed My Name to **NEHA RAFEEQ D/o MOHAMMED RAFEEQ** For All Future Purpose

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

బజార్‌హత్నూర్‌లో క్యూరింగ్‌కు నోచుకొని డ్రైనేజీ నిర్మాణం

బజార్‌హత్నూర్‌లో నల్ల ఇసుకతో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులు

నాసిరకంగా డైనేజీ పనులు

బజార్‌హత్నూర్, మార్చి 22: బజార్‌హత్నూర్‌లోని భీమన్న కాలనీలో ఎంపీటీసీ నిధులు రూ.1.50 లక్షలతో చేపడుతున్న డ్రైనేజీ పనులు నాసికరంగా సాగుతున్నాయని ఆ కాలనీ వాసులు వాపోతున్నారు. సంబంధిత శాఖ పీఆర్‌జేఈ పనులు సాగుతున్న ప్రదేశానికి ఇప్పటి వరకు రాకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా నల్ల ఇసుకతో నామమాత్రంగా పనులు కొనసాగిస్తున్నాడు. అంతేకాకుండా చేపట్టిన పనులకు నీటి క్యూరింగ్‌కు నోచుకోవడం లేదని ఆ కాలనీవాసులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా డ్రైనేజీ నిర్మాణంలో భాగంగా ఆయా కాలనీలకు వెళ్లే దారిలో పైకప్పులు కట్టాల్సి ఉండగా అవేమి లేవని కాంట్రాక్టర్ చేతులు దులుపుకోవడం ఎంత వరకు సమాజసమని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతోనే కాంట్రాక్టర్ నాసికరమైన పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు చొరవ తీసుకొని నాణ్యమైన పనులు చేపట్టే విధంగా చూడాలని కోరుతున్నారు.

ఘనంగా ప్రసన్నాంజనేయ స్వామి ప్రాణప్రతిష్ఠ

ఆదిలాబాద్ రూరల్, మార్చి 22 : ఆదిలాబాద్‌లోని భాగ్యనగర్ కాలనీలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమం శ్రీ గోపాల కృష్ణ మఠాధిపతి స్వామి చేతుల మీదుగా ప్రవీణ్ శర్మ బృందం మంత్రోచ్ఛారణల మధ్య కనుల పండువగా నిర్వహించారు. మూడు రోజుల నుంచి హోమం, జలావాసం, ధాన్యవాసం, ఫల పుష్పవాసములు, శుక్రవారం ఉదయం స్వామి వారికి యంత్రపూజ నిర్వహించి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేశారు. గణపతి, అమ్మవారు, నాగశేషులు, సూర్యనారాయణ, శివుడు విగ్రహాలను ప్రాణ ప్రతిష్ఠ గావించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీమంత్రి జోగు రామన్న, పట్టణ నాయకులు, కాలనీవాసులు వచ్చి దర్శించుకొని అన్నదానాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దశరథ్, గంట సురేశ్, సురేశ్ గౌడ్, వినోద్, జీవన్, సుధాకర్ పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

దరఖాస్తు చేసుకోవాలి

బోథ్, మార్చి 22 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 6,7,8,9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని బోథ్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత తెలిపారు. అర్హులైన విద్యార్థులు శనివారం సాయంత్రంలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రశంసాపత్రాలతో విద్యార్థినులు

బోథ్, మార్చి 22 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నెహ్రూ యువ కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ వెండి సోమేశ్వర్ అన్నారు. శుక్రవారం కౌట(బీ) గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నారీ-శక్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు రన్నింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శశిధర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

28న బార్ అసోసియేషన్ ఎన్నికలు

ఎదులాపురం, మార్చి 22 : ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ 2024-25 సంవత్సరానికి గాను ఎన్నికలు ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి రమణా రెడ్డి తెలిపారు. ఇప్పటికే నామ పత్రాల దాఖలు పూర్తయిందని పేర్కొన్నారు. అధ్యక్ష పదవి కోసం బిబిన్ కుమార్‌పటేల్, మేకల మధుకర్, ఎన్ నగేశ్, ఉపాధ్యక్ష పదవికి చంద్రకాంత్‌చౌదరి, కల్లెం ప్రవీణ్‌రెడ్డి, రజిత రెడ్డి, ప్రధాన కార్యదర్శికి టీ చందుసింగ్, వై సంజయ్‌రెడ్డి, ఏ సంతోష్‌కుమార్, క్రీడా కార్యదర్శికి ముజాహిద్ హుస్సేన్, ఉమేశ్‌రావుడోలే నామినేషన్లు వేశారు. కాగా సంయుక్త కార్యదర్శిగా రాహుల్‌వాగ్మారే, కోశాధికారిగా తిలోత్తమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 28న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు న్యాయవాదులందరూ పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

ఇచ్చోడ, మార్చి 22: వైరస్ వల్ల వచ్చే వ్యాధుల నుంచి తమ పశువులకు కాపాడుకునేందుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశు వైద్యాధికారి గోవింద్ నాయక్ అన్నారు. శుక్రవారం గుబ్బా, తండా గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది శేఖర్, దేవ్‌రావ్, రైతులు పాల్గొన్నారు.

31లోగా ఈశ్రమ్ పోర్టల్‌లో పేరు నమోదు చేసుకోవాలి

ఎదులాపురం, మార్చి 22 : అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న కార్మికులందరూ ఈ నెల 31వ తేదీలోగా ఈశ్రమ్ పోర్టల్‌లో పేరు నమోదు చేసుకోవాలని ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజలింగు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాదవశాత్తు చనిపోయినా, అంగవైకల్యం పొందిన కార్మికులకు కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఎక్స్‌గ్రేషియా అందుతుందని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద 31మార్చి 2022 వరకు ఈశ్రమ్ పోర్టల్‌లో పేరు నమోదు చేసుకొని చనిపోయిన కార్మిక కుటుంబాలలోని నామినీలకు రూ.2లక్షలు, అంగవైకల్యం పొందిన కార్మికుడి రూ.లక్ష ఎక్స్‌గ్రేషియా అందించడం జరుగుతుందన్నారు. ఎక్స్‌గ్రేషియా కొరకు కార్మిక శాఖ కార్యాలయంలో ఈ నెల 31వ తేదీలోపు పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సోనాల పాఠశాలలో వీడ్కోలు సమావేశం

ఐదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతున్న నాలుగో తరగతి విద్యార్థులు

బోథ్, మార్చి 22 : సోనాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఐదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు వారికి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంచి ఆరోగ్యం కోసం వ్యాయామం తప్పనిసరి

ఆదిలాబాద్ రూరల్, మార్చి 22: మంచి ఆరోగ్యం కోసం ఆదిలాబాద్‌లోని ఇందిరాప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో శ్రీ గజానంద్ దవాఖాన వైద్యులు శుక్రవారం నిర్వహించిన 5కే రన్ ఉత్సాహంగా సాగింది. ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్డీఏ పీడీ సాయన్న క్రీడా జ్యోతిని వెలిగించి, జెండా ఊపి పరుగును ప్రారంభించారు. పిన్న వయసులోనే అనేక మంది గుండెపోటుకు గురవుతున్నారని, నిరంతర వ్యాయామం చేయడంతో ఆరోగ్యంగా ఉండగలుగుతామని డీఆర్డీఏ పీడీ పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు పాల్గొన్నారు.

నేడు జాబ్ మేళా

ఆదిలాబాద్ రూరల్, మార్చి 22 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్‌లో శనివారం ఉదయం 9 గంటలకు టీఎస్ కేసీ (తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్) ఆధ్వర్యంలో టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) వారి సౌజన్యంతో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్, 24/7 ఏఐ, రిలయన్స్ జియో కంపెనీలు పాల్గొంటాయని పేర్కొన్నారు. ఏదైనా డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్వ్యూకు వచ్చేటప్పుడు ఒక జత రెజ్యూమ్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఒరిజినల్ అండ్ జిరాక్స్ సెట్ ఐడీ ప్రూఫ్ తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఇమ్రాన్ అలీ 9703533626, డాక్టర్ ఎం నర్సింగరావ్ 9441012766 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

చలివేంద్రం ప్రారంభం

ఉట్నూర్ రూరల్, మార్చి 22: గంగన్నపేట్ గ్రామంలో మహేందర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం అధ్యక్షుడు కొత్తపెల్లి మహేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండకాలంలో మండల కేంద్రానికి దూర ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో రాధాబాయి, రాజమల్లు, తులసీరాం, రవి కాంత్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రాధాన్యం గుర్తించాలి

5కే రన్ పాల్గొన్న అధికారులు, యువకులు

ఆదిలాబాద్ రూరల్, మార్చి 22 : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ సుశీల్ బర్డ్ సూచించారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్‌లో ఎన్‌వైకే ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువతీ యువకులు ఓటు హక్కు ప్రాధాన్యం గుర్తించి ఇతరులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

5కే రన్ కార్యక్రమం

ఆదిలాబాద్ రూరల్, మార్చి 22: ఆదిలాబాద్‌లో శుక్రవారం ఉదయం ఐ ఓట్ ఫర్ స్యూర్ నినాదంతో స్వీప్ ఆధ్వర్యంలో 5కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు, ఎన్‌జీవో సభ్యులు, అగ్నిమాపక శాఖ అధికారులు, క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్ : మాట్లాడుతున్న నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ సుశీల్ బర్డ్

పట్టణంలో కవాతు

ఆదిలాబాద్ రూరల్, మార్చి 22 : నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎటువంటి సమస్యలు తలెత్తిన జిల్లా పోలీసులతో పాటు కేంద్ర బలగాలు అండగా ఉంటాయని ప్రజలకు భరోసా కల్పిస్తూ ఆదిలాబాద్‌లోని కేఆర్‌కే కాలనీ, రాంనగర్ ప్రాంతాల్లో డీఎస్పీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కవాతు కొనసాగింది. ఈ కవాతులో సీఆర్పీఎఫ్ సిబ్బంది, జిల్లా పోలీసులు, రూరల్ సీఐ ఫణిదర్, ట్రాఫిక్ సీఐ ప్రణయ్, ఎస్ఐలు విష్ణు వర్ధన్, ముజాహిద్, సిబ్బంది పాల్గొన్నారు.

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఎదులాపురం, మార్చి 22 : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో నూతనంగా నియమితులైన మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్)లకు జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో సమావేశ మందిరంలో శుక్రవారం వైద్య సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. ఎంఎల్‌హెచ్‌పీ విధుల గురించి వివరించారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, డీపీవో అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్

హైదరాబాద్ సమావేశంలో జిల్లా నాయకులు

సమావేశంలో పాల్గొన్న జిల్లా నాయకులు

ఎదులాపురం, మార్చి 22 : హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, మున్సిపల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజమల్లు ఆధ్వర్యంలో శుక్రవారం సీఐటీయూ మున్సిపల్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన జిల్లా ప్రధాన కార్యదర్శి అగ్గిమల్ల స్వామి, అధ్యక్షుడు దర్శనాల మల్లేశ్, డ్రైవర్ విభాగం అధ్యక్షుడు జనార్దన్, ఉపాధ్యక్షుడు ఎండీ అజీమ్, కార్మిక విభాగం అధ్యక్షుడు బొజ్జ ఊశన్న పాల్గొన్నారు. సమావేశంలో కార్మికుల కుంటుంబాల బాగు కోసం రాష్ట్ర నాయకులు సూచనలు చేశారు. రావాల్సిన పీఎఫ్, ఈపీఎఫ్ డబ్బులను తప్పకుండా సాధించుకుందామన్నారు. ప్రత్యేక పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఆయుధాలు, లైసెన్స్‌లను డిపాజిట్ చేయాలి

ఎదులాపురం, మార్చి 22 : ఆయుధాల లైసెన్స్‌లు కలిగిన వారందరూ తమ ఆయుధాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌ల్లో,ఆయుధ డీలర్ల వద్ద ఈ నెల 26వ తేదీలోపు డిపాజిట్ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. ఆదేశాలను పాటించ వారిపై చట్టంప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డిపాజిట్ చేసిన ఆయుధాలను లైసెన్స్ హోల్డర్లు ఎన్నికల ప్రక్రియ పూర్తయిన జూన్ 10 తర్వాత తిరిగి తీసుకోవచ్చన్నారు. ఉత్తర్వుల నుంచి మినహాయింపు కోరే వారు కలెక్టరేట్‌లోని జిల్లా ఆయుధ స్క్రీనింగ్ కమిటీకి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇతర వివరాలకు రెవె న్యూ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి సెల్‌నంబర్ 949 2422444ను సంప్రదించాలని సూచించారు.

సన్మార్గంలో నడవాలి

బోథ్, మార్చి 22: సమాజంలో ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం బోథ్‌లోని బుడగ జంగం కాలనీలోని దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బోథ్ పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్, రమేశ్, మల్లేశ్, గంగయ్య పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సర్ధరాజ్

ఆదిలాబాద్ రూరల్, మార్చి 22 : మావల హెల్త్ వెల్నెస్ సెంటర్‌లో డాక్టర్ సర్ధరాజ్ శుక్రవారం మావల, రాంనగర్, వాఘపూర్, దస్నాపూర్ గ్రామాలకు చెందిన 37 మంది గర్భిణులకు రక్త, బీపీ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. దీంతో పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తాడని తెలిపారు. పండ్లు, గుడ్లు, ఆకు కూరలు, కూరగాయాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీలు సౌజన్య, పూనం, శిరీష, రోజా రమణి, ల్యాబ్ టెక్నీషియన్ మడావి శ్రీనివాస్, ఆరోగ్య సహాయకులు ప్రేమ్‌సింగ్, శకుంతల, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏప్రిల్ 14 వరకు ఓటరు నమోదు

ఎదులాపురం, మార్చి 22 : నూతన ఓటర్లుగా నమోదుకు ఏప్రిల్ 14వ తేదీ వరకు అవకాశం ఉందని కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. మే 13వ తేదీన నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బాధ్యత, నిజాయితీగా ఓటు వేసి పోలింగ్ శాతాన్ని పెంచాలన్నారు. ఓటరు జాబితాలో ఓటు ఉన్నది లేనిది పరిశీలించుకొని, లేని పక్షంలో ఓటరుగా యాప్ ద్వారా గాని , ఫారం-6 ద్వారా నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఇప్పటి వరకు ఓటరుగా నమోదు చేసుకొని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నూనెగింజల సాగుపై అవగాహన

ఖానాపూర్, మార్చి 22: నూనె గింజల పంటల సాగుతో అదనపు ఆదాయం పొందవచ్చని భారతీయ నూనె గింజల పరిశోధనా స్థానం సైంటిస్టు డాక్టర్ సురేశ్‌కుమార్, ఖానాపూర్ ఏవో ఆసం రవి తెలిపారు. నూనె గింజల సాగు ప్రోత్సాహంలో భాగంగా శుక్రవారం బావాపూర్(ఆర్) తండాలో నువ్వు పంట సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నూనె గింజల పరిశోధనా కేంద్రం రాజేంద్రనగర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో అధిక దిగుబడినిచ్చే జేసీఎస్1020, వైఎల్ఎం 66 రకం నువ్వు విత్తనాలు రైతులకు ఉచితంగా పంపిణీ చేసి సాగు విధానం, పంటల ఎదుగుదల, దిగుబడిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మంగేశ్, మురగన్, రైతులు పాల్గొన్నారు.